నాన్నెలాగా పెళ్ళికి అప్పుచేస్తా నంటున్నాడు. ఇక పెళ్ళవడానికేం అభ్యంతరం లేదు

"పిల్లకి పిల్లాడు నచ్చక్కరేదేమిటి?" అని తరాజువ్వలాగ లేచింది వాళ్ళక్క.

"ఎవరైనా వింటే నవ్విపోతారు నోరు మూసుకుని ఉండు", అన్నది వాళ్ళమ్మ

"నేనైతే ఆవెధవ వచ్చినాణ్ణే చేసుకోను," అన్నది అక్క.

"ఇహ దానికేం చెప్పుకుంటారో మీరే చెప్పుకోండి. చదివించారుకదూ చదువూ! ఇదీ చదువు" అన్నది వాళ్ళమ్మ. నిలువునా నీరైపోయి నిర్ఘాంతపోయాడు వాళ్ళ నాన్న. ఏడుస్తూ అవతల కెళ్ళిపోయి కూర్చుంది వాళ్ళక్క.

"మెల్లిగా దానికి నచ్చ చెపుతానులే," అన్నాడు వాళ్ళ నాన్న.

నాలుగైదురోజులైనాక పెళ్ళివారిదగ్గర కెళ్ళి వాళ్ళనాన్న తిరిగి వచ్చాడు వాళ్ళ నాన్న మొహం చూడగానే, "కుదరలేదు కదూ? మీ మొహమే చెపుతున్నది. అమ్మాయి మొహానికి అంత అదృష్టంకూడానా?"

"వాళ్ళు అయిదంకెమీదున్నారు," అంటూ నాన్న చతికిల్లా పడిపోయాడు.

"శని విరగడైపోయింద"న్నాదిఅక్కయ్య

వాళ్ళయిదంకెమీదున్నారంటే అర్థం ఏమిటో వేణుకి బోధపడలేదు. అక్కయ్యనొకసారడిగితే కసిరింది. దానర్థం ఏమైనా, వాళ్ళయిదంకెమీదున్నారంటే పెళ్ళి కాదన్న మాట అనుకున్నాడు.

సుబ్బమ్మగారింటికెళ్ళి సుబ్బమ్మగారితో సహా వాళ్ళమ్మ వచ్చింది ఇద్దరూ కూర్చుని అక్కయ్యకి వేషం వేస్తున్నారు. వాళ్ళాడుకుంటున్న మాటలూ, వాళ్ళు పడుతున్న పాట్లూ వేణుకి కొత్తకాదు. ఏ పెళ్ళికొడుకు వచ్చినా వాళ్ళనుకుంటున్న మాటలు ఒక్కలాగే ఉంటున్నాయి

మళ్ళా పెళ్ళికొడుకు వస్తాడు. పెళ్ళికొడుకు వెళ్తాడు. అక్కయ్యకి పెళ్ళిమాత్రం కాదు - అనుకున్నాడు వేణు.

వెనకొచ్చిన మరోపెళ్ళివారిగురించి వేణుకి జ్ఞాపకం వచ్చింది. ఆ పెళ్ళివారినీ, వాళ్ళమ్మా, నాన్నా, సుబ్బమ్మగారూ, చుట్టుపక్కలనున్న యిళ్ళవారందరూ చెడామడా తిట్టుకున్నారు. ఆ పెళ్ళివారంటే వేణుక్కూడా పట్టలేని కోపం వచ్చింది. ఆ పెళ్ళికొడుకుకాని కనపడితే వెనకనుంచి రాయుచ్చుకొని నెత్తిబద్దలైయేటట్టు కొడదామని వేణు అనుకున్నాడు. ఆ పెళ్ళికొడుకు వచ్చిచూసి వెళ్ళేడు అతర్వాత వాళ్ళ ఆడవాళ్ళు వచ్చిచూసి వెళ్ళేరు. ఆ ఆడవాళ్ళన్నారట. అక్కయ్యకి సంసారివాటం లేదుట. సానిపాపలాగుందిట ఇంత చదువుకున్న కోడలు, ఇంత సానిపాపలాగున్న కోడలూ నాకెందుకు బాబూ అందిట ఆవిడెవత్తో. అది మొగుడికి వండి పెడుతుందా? నాకు చేసి పెడుతుందా, అందిట. ఆవిడ ఆమాటలన్నీ సుబ్బమ్మగారిదగ్గరే అందిట!

వేణుక్కూడా అందరితోపాటు కోపం



"రంగుల బొమ్మల కొలువుల
పొంగే కూతుళ్ళు" (రజని)

—ఫొటో: ఉప్పులూరి వెంకట శ్రీనివాసరావు.

# ★ వైవాహికం ★

వచ్చింది. వాళ్ళక్కయ్యకి వేషం లేనే లేదు. పెళ్ళికొడుకొచ్చినప్పుడే ఎరువు సొమ్ములూ, బట్టలూ తెచ్చి వేషం వేయిస్తున్నారు. ఇంటిదగ్గిరక్కయ్య ఎప్పుడూ అలుగుడ్డలే కట్టుకుంటుంది. అక్కయ్య దగ్గిర ఎంత మొత్తుకున్నా వాయిల్ గుడ్డలున్నాయని, దుక్కలాంటి చీటీగుడ్డలు తెస్తాడు వాళ్ళనాన్న. అవి కొత్తగా కట్టుకున్ననాడు పువ్వులతో మిలమిలలాడతాయి. చాకలాడికి వేసీవేయడం, ఆ రంగులన్నీ అలుక్కుపోయి కళ్లకలకగుడ్డలై పోతాయి. అక్క యెప్పుడూ ఆ చీటీగుడ్డలే కట్టుకుంటుంది.

అక్కయ్య పనీ-పాటూ చెయ్యలేదుట. వాళ్లి మొహం! వాళ్ళకేమీ తెలీదు. వాళ్ళమ్మ యింట్లోకి రానప్పుడు, వాళ్ళక్కయ్య ఏం వండిపెట్టినా వేణుకి అమృతంలాగుంటుంది.

అక్కయ్యకి మళ్ళా పెళ్లివారు వస్తున్నారట. వస్తారు; వెళ్తారు. పెళ్ళిమాత్రం కాదు అనుకున్నాడు వేణు

వాళ్లనాన్న వీధిలో నిల్చుని ఎదురు చూస్తున్నాడు "వస్తేరానీ", అనుకున్నాడు వేణు. ఆ పెళ్లికొడుకు ఎక్కడలేని పెళ్లికూతుర్లనీ చూస్తూ, ఎవతీ నచ్చక తిరుగుతున్నాడుట. ఎలాగైతేనేమి వాడు అక్కయ్యని చూడ్డానికికూడా వచ్చాడు. ఆ పెళ్ళికొడుకుని చూడగానే, "మరేం ఫర్వాలేదు", అనుకున్నాడు వేణు. వాడికన్నా మొట్టమొదటవచ్చిన కళ్లజోడబ్బాయే బాగున్నాడు. వీడుకూడా నలుపే. దానికితోడు మొహంనిండా గంట్లుకూడా ఉన్నాయి. 'ఈ వెధవ వచ్చినాడ్లో' వాళ్లక్కయ్య ఎలాగా ఒప్పుకోదనుకున్నాడు.

పెళ్లికొడుకు వెళ్లిపోయినతర్వాత, "పెళ్లి


# 4 ఔషధములు చేరి

# త్వరితంగాను, నిరపాయంగాను మఱియు నిశ్చయంగాను బాధనివారణ నిచ్చును




'అనాసిన్' బాధలకు నాలుగు విధముల నివారణ ఇచ్చుటకు విజ్ఞాన శాస్త్రరీతిగా చేర్చబడినది. ఎందుకనగా అది కలిసియుండు క్రింది ఔషధములే.

1 క్వినైన్ ; అధిక శక్తినిచ్చు ఔషధమని మరియు జ్వర నివారణియని ప్రఖ్యాతి గాంచిన ఔషధ సమ్మేలనం. జ్వరాన్ని తగ్గించడంలో సాటిలేనిది.

2 కఫీన్ ; బలహీనానికి మరియు చిక్కి పోయినందులకు తగిన ఔషదమని విరివిగా వాడబడుచున్నది.

3 ఫెనాసిటిన్ ; తీవ్రమైన బాధా నివారణి మరియు జ్వరనివారణియని ఖ్యాతిచెందినది.

4 అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ ; ఇది తలనొప్పి, మరియు అలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగబడుచున్నది

"అనాసిన్" గుండెకు హానిగాని, కడుపులో వికార పెట్టుట, గాని చేయదనిగూడా జ్ఞాపకముంచుకొనుడు.

ఎల్లప్పుడును

# 'అనాసిన్'

బిళ్లలే

కావలేననికోరండి

కొడుకు వచ్చేడా!" అని అడిగేడు వాళ్ల నాన్న.

"నామాటకేం! దాన్నడగండి", అంది వాళ్ళమ్మ.

"నేను వాణ్ణి చూడలేదు", అన్నాది వాళ్లక్కయ్య. పచ్చి అబద్ధం ఆడింది. అది బుర్రొంచుకుని కూర్చొనే లేదు. పెళ్ళికొడుకుని లక్షసార్లు చూసింది.

"అదేమిటే ఆమాటలు! నీకోసం మళ్ళా అతడొస్తాడా!" అన్నాడు నాన్న.

"మీయిష్టాలే చూసుకోండి!" అంది అక్క.

"నాయిష్టమైతే అడిగేవు. ఈ సంబంధం అవాలని వెయ్యిదేముళ్లకి మొక్కుకుంటున్నాను. కల్లగాలిన డబ్బున్నవాడు. ఏ ఆడపిల్లతండ్రీ వాణ్ణి ఎంచలేడు. వాడొప్పుకుంటాడో ఒప్పుకోడో అని మనమే భయపడాలి", అన్నాడు వాళ్లనాన్న.

"ఆ మనసులో మాటేదో చెప్పేద్దూ", అన్నాది వాళ్లమ్మ.

"చెప్పేనుకదూ! ఇక నేమిటి చెప్పాలి", అంది అక్కయ్య.

"నేను చెప్పనా!" అన్నాడు వేణు.

"ఏడిశావు వెధవా!" అన్నాడు వాళ్ళ నాన్న.

"అక్కయ్య సానిపాపలా గుండెనిండా అంటారు. లేకపోతే పెదం కొరికిన్నా ఉంటారు", అన్నాడు వేణు.

"ఛీ వెధవా నోర్మూయ్యి," అన్నాది అక్క.

"ఓరి వెధవా!" అన్నాడు వాళ్లనాన్న.

ఘొల్లుమని వాళ్లమ్మ ఒక్క కేకేసింది.

కళ్ళమ్మయ్య ఏడుపొచ్చింది. గొంతు కత్తి ఏసవడానికి సిద్ధంగా ఉన్నాడు. ధడీమని వీధి తలుపు తోసుకుని వాళ్ళ మేనమామ వచ్చేడు.

"పండా? కాయా!" అని ఆత్రుతతో అడిగింది వాళ్లమ్మ. వాళ్ల మావయ్య పెద్ద గొంతుకలో ప్రారంభించేడు.


"పెళ్లికొడుక్కి పిల్ల నచ్చింది. మనం ఇవ్వగలిగిన కట్నం, లాంఛనాలమాట ఎత్తేసరికి అది మీ సంతోషమే అనేశారు. ఇన్నాళ్ళకి మనమ్మాయికి కళ్యాణరేఖ బయటపడ్డాది. ఒక్కటే చిక్కొచ్చింది. వాళ్లు మాఘమాసందాకా ఉండరట. ఈ శ్రావణంలోనే పెళ్లిముహూర్తం పెట్టాలట. అది మాత్రం ఖండితంగా చెప్పేరు. మనం తూగగలిగినా తూగలేకపోయినా శ్రావణంలోనే చేసి తీరాలి".


"నిజంగానే!" అని మహా ఆత్రుతతో ప్రశ్నించేడు వాళ్ళనాన్న.

"నిజంగా. హాస్యమాడతానా బావా!" అన్నాడు మావయ్య.

"మా చల్లనిమాట చెప్పేవు నాయనా. అల్లుడింట్లో కాలు పెడతాడా అని వెయ్యి తపస్సులు చేస్తున్నాను", అంది వాళ్ళమ్మ.

"పెళ్లి సంబంధం కుదిర్చినట్టే కొంత



"నిగిడిన రెక్కల కండలు
తెగు పందెపు కోళ్ళూ" (రజని)

—చిత్రం: వి. పూర్ణానందశర్మ.

☆ [illegible] ★

అప్పుడు కూడా నువ్వే కుదర్చాలి బావా", అన్నాడు నాన్న.

"సమయం రావాలిగాని అన్నీ వాటంతట వే కుదురుతాయి. మరేమీ బెంగ పెట్టుకోకు", అన్నాడు మావయ్య.

పెళ్ళి కుదరడం వాళ్లందరికీ సంతోషంగా ఉంది. వాళ్ళక్కయ్యకూడా సంతోషంగానే కనబడ్డాది. అక్కయ్యొప్పుకుంటుందని వాడెప్పుడూ అనుకోలేదు. వాడనుకున్నదంతా తల్లక్రిందులైపోయింది.

అమర్నాడు వాడితో వాళ్ళక్కయ్య సరదాగా మాట్లాడుతోంది. పెళ్లికాదని వాడన్నందుకు మళ్ళా ఎవరూ వాణ్ణి సతాయించలేదు. అక్కయ్యకూడా మామూలుగానే అభిమానంగా ఉన్నది. వాడికి మాత్రం బెంగగా ఉంది. పెళ్లి త్వరగా కూడా చేసేస్తారుట.

"అక్కయ్యా, నేనొక్కణ్ణీ ఎలా ఉండడం?" అని అడిగేడు వేణు.

"ఒక్కడూ ఉండడ మేమిటిరా", అన్నది అక్కయ్య.

"నువ్వత్తారింటికెళ్లిపోవూ?" అన్నాడు వేణు.

"ఓరివెధవా! నిన్నుకూడా నాతో తీసుకు కెళ్తానులే", అన్నది అక్కయ్య. ఆమాట అవగానే వేణు తలలో భారమంతా తగ్గి తేలికైపోయింది.

"నిజంగానే కదక్కయ్యా?" అన్నాడు వేణు.

"నిజంగా నేరా" అన్నది వాళ్లక్కయ్య.

ఇంకొక ధర్మసందేహం వాణ్ణి పీడుస్తున్నది. అయిదంకెమీదున్నారంటే ఏమిటని అడిగితే అక్కయ్య చెప్పిందే కాదు. వాడికి అడగాలనే, ఉందికాని అడగడం మానేసేడు. ఆ 'వెధవ చచ్చినాణ్ణి' చేసుకోనని ఆ మొదటిసారిగా వచ్చిన పెళ్లికొడుకుని కొట్టిపారేసింది. మరి ఈ గంట్లమొహం వాణ్ణి ఎందు కొప్పుకుందీ?

ఒప్పుకోనూ ఒప్పుకుంది. శ్రావణమాసంలో మంచి ముహూర్తం పెట్టడమూ అయింది. పెళ్లికాదని వాడు నిర్ణయించుకొంటే పెళ్ళయిపోతున్నాదీ.

శ్రావణమాసమూ వచ్చేసింది. పెళ్లి దగ్గర పడుతున్నకొద్దీ అమ్మకన్నా నాన్న మరీ దిగాలుపడిపోతున్నాడు. అమ్మదామంటే కొనేవాడు లేడు! అప్పిచ్చేవాడసలే లేడు!

పెళ్లికి కావలిసిన విశ్వప్రయత్నం అవుతున్నది పెళ్లిపనుచెయ్యడానికి అత్తయ్యా పిల్లలూకూడా వచ్చేసేరు. బూడిద గుమ్మడికాయలకి వాడిచేతే గంట్లు పెట్టించి ఒడియాలు పెట్టేరు. రాత్రి పన్నెండుదాకా అప్పడాలు ఒత్తేస్తున్నారు.

ఒకనాడు మావయ్యా నాన్నా పెళ్లివారికూరు బయల్దేరేరు. ఆవేళ వేణు సంతోషానికి మేరలేదు. మాఘమాసంలో తప్ప శ్రావణంలో పెళ్ళిచెయ్యడం మాతరం కాదని చెప్పడానికే వెళ్లేరు. కొనేవాడు లేడు! అప్పిచ్చేవాడసలే లేడు! ★